సూర్యకుమార్ సారథ్యంలో..

టీ20 లకు భారత్ కొత్త జట్టు ఎంపిక

వైస్ కెప్టెన్‌గా శుభ్‌మన్‌గిల్

లంకతో టీ20, వన్డేలకు జట్ల ప్రకటన

ఈ నెల 27 నుంచి టీ20 సిరీస్

› 14





మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శుక్రవారం FRIDAY 19.7.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 24 ‖ వెల (Price) రూ.6.50 | త్రయోదశి

శుక్రవారం, సూర్యోదయం: 5-51, సూర్యాస్తమయం: 6-53. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం శుక్ల పక్షం తిథి: త్రయోదశి రాత్రి 7-41 వరకు. నక్షత్రం: మూల రాత్రి 2-55 వరకు. వర్జ్యం: రాత్రి 1-22 నుంచి రాత్రి 2-56 వరకు. రాహుకాలం: ఉదయం 10-44 నుంచి పగలు 12-22 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-28 నుంచి ఉదయం 9-20 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-48 నుంచి పగలు 1-40 వరకు. అమృతకాలం: రాత్రి 8-39 నుంచి రాత్రి 10-13 వరకు. పుష్యమి కార్తె రాత్రి 11-10 గంటలకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## ఆరు గ్యారెంటీలూ అమలు చేసేశాం

- వాటితోపాటు ఎన్నికల్లో చెప్పిన రుణమాఫీనీ పూర్తిచేశాం
- నెలాఖరున వరంగల్‌లో రాహుల్‌గాంధీ కృతజ్ఞత సభ › 10
- పాస్‌బుక్కే ప్రామాణికం.. రేషన్‌కార్డుపై అపోహలు వద్దు
- రుణమాఫీ ప్రక్రియ ప్రారంభంలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు

రుణమాఫీపై మిట్టపల్లిలో రేవంత్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరి

# మాఫీ మాయాజాలం

## సర్కారు చెప్తున్న లెక్కల్లో గందరగోళం

## లక్షలోపు రుణమున్నా కనిపించని పేర్లు

- అస్పష్ట జాబితాతో రైతుల్లో ఆందోళన.. అర్హుల జాబితా విడుదలలో గోప్యత
- లబ్ధిదారుల జాబితా మాత్రమే ప్రకటన.. రైతుల సందేహాలకు బ్యాంకర్ల మౌనం
- ప్యాక్స్ రైతులకు రెండ్రోరోజుల్లో మాఫీ..'అడంగల్' అన్నదాతల ఆశలు ఆవిరి
- కొత్తగూడెం సహకార సంఘంలో 720 మంది అన్నదాతలకు రుణమాఫీ నిల్

హైదరాబాద్, జూలై 18(నమస్తే తెలంగాణ): అనేక సందేహాలు, అంతకు మించిన అస్పష్టతతో రుణమాఫీ ప్రక్రియ ప్రారంభమైంది. ఎవరికి మాఫీ అయిందో, ఎవరికి కాలేదో, అందుకు కారణం ఏంటో కూడా తెలియని గందరగోళ పరిస్థితి నెలకొన్నది. రూ. 2 లక్షల రుణమాఫీలో భాగంగా ప్రభుత్వం గురువారం రూ. లక్ష వరకు గల రుణాలను మాఫీ చేసింది. అయితే పూర్తి వివరాలతో ప్రభుత్వం జాబితా ఇవ్వకపోవడం, గోప్యత పాటించడంతో రైతుల్లో గందరగోళం నెలకొన్నది. దీనికి తోడు రుణమాఫీ పొందిన రైతుల జాబితాను చాలా చోట్ల ప్రదర్శించలేదు. రైతులకు సమాచారం కూడా అందించలేదు. దీంతో రైతులు జాబితాలో తమ పేరు ఉందో లేదోనని ఆరా తీస్తున్నారు. తమకు రూ. లక్షలోపే రుణం ఉన్నదని, అయినా జాబితాలో తమ పేరు ఎందుకు లేదని అధికారులను ప్రశ్నిస్తున్నారు. మరో దఫాలోనైనా తమ రుణం మాఫీ అవుతుందా? అని ఆరా తీస్తున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ జాబితాపై గ్రామాల్లో గందరగోళం నెలకొన్నది. జాబితాలు అస్పష్టంగా ఉండడంతో రైతులు ఇబ్బంది › 10వ పేజీలో

### కేసీఆర్ మాఫీ చేసిండు.. ఇప్పుడు కాలే!



కేసీఆర్ సర్కారున్న కాలంలో చెప్పినట్టు రైతులందరికీ రుణమాఫీ చేసిండు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కొందరికే ఇచ్చి మిగిలినోళ్లకు ఇయ్యకుంటే మంచిగుండదు. మా బాధలను రేవంత్ సార్ అర్థం చేసుకోవాలి. రైతులందరికీ రుణమాఫీ చెయ్యాలె. నేనైతే పంటలేసేందుకు 45 వేలు అప్పు తెచ్చిన. రూ.లక్షలోపు లోన్ మాఫీ చేస్తమని చెప్పిండ్రు. కానీ లిస్టుల నా పేరు లేదు. ఏం.. నేను రైతును కాదా?

**- రాములు, రైతు, మరికల్, నారాయణపేట జిల్లా**

### కాంగ్రెస్ నేతను.. మాకే రాలే!



మా అమ్మ జాల లక్ష్మి పేరిట 50 వేలు పాత భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని కెనరా బ్యాంకులో క్రాప్‌లోన్ తీసుకున్నం. కానీ, మా కాంగ్రెస్ సర్కారు ప్రకటించిన రూ.లక్ష లోపు మాఫీ రుణాలల్ల మా అమ్మ పేరు లేదు. చాలా బాధ అనిపించింది. గ్రామస్థాయిలో కాంగ్రెస్ నాయకుడిగా ఉన్న నాకే ఇట్ల జరిగితే ఎట్లా? ఎవరికి చెప్పాలో అర్థం కాని పరిస్థితి నాది. మా ఇంట్లోనే రుణమాఫీ జరగలేదు.. నేను బయటకుపొయ్యి ఏం మాట్లాడుత? సెకండ్ లిస్ట్‌లోనైనా మా అమ్మ పేరు వస్తుందో లేదో!

**-జాల రవి, కాంగ్రెస్ నాయకుడు, కట్కూరు, అక్కన్నపేట మండలం (సిద్దిపేట జిల్లా)**

**అప్పుల బాధతో మరో రైతు ఆత్మహత్య** › 10


# పదేండ్లు అద్భుతం

## కేసీఆర్ హయాంలో తెలంగాణ గణనీయ పురోగతి

## 2023-24 నివేదికలో నీతి ఆయోగ్ ప్రశంసల వర్షం

### పేదరిక నిర్మూలనలో దేశంలోనే రెండో ర్యాంకు

- **విద్యుత్తు సరఫరాలో అగ్రగామిగా రాష్ట్రం**
- **8 విషయాల్లో జాతీయ సగటు కంటే ముందంజ**
- **డజను కీలక అంశాల్లో ఎంతో మెరుగు**




(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, జూలై 18 (నమస్తే తెలంగాణ): కేసీఆర్ పదేండ్ల హయాంలో తెలంగాణలో వందేండ్ల విధ్వంసం జరిగిందని, రాష్ట్రం అన్ని రంగాల్లో అధఃపాతాళానికి చేరుకొన్నదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అగ్రనేతలందరికీ చెంపపెట్టులాంటి వార్త ఇది. బీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, చిన్న రాష్ట్రాలకు ఓ సక్సెస్‌ఫుల్ మాడల్‌గా నిలిచిందని బ్రిటిష్ వీక్లీ 'ది ఎకానమిస్ట్' ఇటీవల ప్రశంసించగా, తాజాగా కేంద్ర ప్రభుత్వ మేధోసంస్థ నీతి ఆయోగ్ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి, విద్యుత్తు, విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, తాగునీరు, నగరీకరణ తదితర అంశాల్లో తెలంగాణ మెరుగైన ప్రగతి సాధించిందని వెల్లడించింది. ఈ మేరకు రెండు రోజుల కిందట 'స్థిరాభివృద్ధి లక్ష్యాలు (ఎస్డీజీ) ఇండియా సూచీ, 2023-24' నివేదికలో పలు వివరాలను వివరించింది.

**తగ్గిన పేదరికం :** దేశంలో అతి తక్కువ పేదరికం ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ రెండో స్థానంలో నిలిచినట్టు నీతిఆయోగ్ నివేదిక వెల్లడించింది. 2005-06 నుంచి ఇప్పటివరకు దేశంలో 'బహుముఖ పేదరికం'పై (మల్టీ డైమెన్షనల్ పావర్టీ) నీతి ఆయోగ్ విడతలవారీగా నివేదికలను విడుదల చేస్తూ వస్తున్నది. తాజా నివేదిక ప్రకారం.. దేశంలో సగటున ప్రతి వందమందిలో › 2వ పేజీలో

### తెలంగాణ భళా.. ఇలా..

**1 అచీవర్** 100 మార్కులు

అందుబాటు రేటులో నాణ్యమైన విద్యుత్తు సరఫరా

**7 ఫ్రంట్ రన్నర్** 65-99 మార్కులు

పేదరిక నిర్మూలన, మెరుగైన వైద్యం, శుద్ధమైన నీరు, ఆర్థికాభివృద్ధి, అసమానతల తొలగింపు, నగరీకరణ, బాధ్యతాయుత ఉత్పత్తి-వ్యయం

**4 పెర్ఫార్మర్** (50-64 మార్కులు)

ఆకలి బాధలు లేకపోవడం, నాణ్యమైన విద్య, పారిశ్రామికీకరణ, వాతావరణ మార్పులపై చర్యలు

# రైతుబంధు పైసలు రుణ మాఫీకి



- 7వేల కోట్ల రైతుబంధు నిధులు దారిమళ్లించారు
- రేవంత్‌రెడ్డి ప్రభుత్వ మోసానికి ఇదే పరాకాష్ట
- 40 లక్షల మంది అర్హుల్లో 11లక్షల మందే ఎంపిక
- గత రుణమాఫీ లబ్ధిదారులతో పోల్చితే నాల్గోవంతే
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం

హైదరాబాద్, జూలై 18 (నమస్తే తెలంగాణ) : రుణమాఫీ పేరిట రాష్ట్ర రైతాంగాన్ని రేవంత్ సర్కార్ మోసం చేస్తున్నదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతులకు జూన్‌లో ఇవ్వాల్సిన రైతుబంధు నిధుల్లోంచి రూ.7000 కోట్లు దారిమళ్లించి వాటిని రుణమాఫీగా అందిస్తున్నామని చెబుతూ రేవంత్ సర్కార్ పోజులు కొడ్తున్నదని ఎక్స్‌వేదికగా దుయ్యబట్టారు. రైతులకు హక్కుగా రావాల్సిన రైతుబంధు డబ్బు నుంచి కొంతమొత్తాన్ని విదిల్చి రుణమాఫీగా ఇస్తున్నట్టు చెప్పుకోవడం దారుణమని మండిపడ్డారు. 40 లక్షల పైచిలుకు రైతులు రూ. లక్ష వరకు రుణాలు తీసుకుంటే వీరిలో కేవలం 11 లక్షల మందినే ఎలా ఎంపిక చేస్తారని, 2014, 2018లో కేసీఆర్ సర్కార్ రుణమాఫీతో పోలిస్తే పావు వంతు రైతులే అర్హులా? అని ప్రశ్నించారు. 2014లోనే › 10వ పేజీలో

## 13 హామీలూ అమలు చెయ్

## అప్పుడే 6 గ్యారెంటీలు పూర్తి

**ఆగస్టు 15 కల్లా చెప్పినవన్నీ చేస్తే**



# సవాల్‌కు సిద్ధం

- చేయలేకపోతే సీఎం పదవికి రిజైన్ చేస్తవా?
- సీఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఫైర్


హైదరాబాద్, జూలై 18 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15లోగా రాష్ట్రంలోని రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని, 13 హామీలు, ఆరు గ్యారెంటీలను అమలుచేసి చూపిస్తే ఇప్పటికీ తాను రాజీనామా సవాల్‌కు సిద్ధంగా ఉన్నానని మాజీ మంత్రి టీ హరీశ్‌రావు ప్రకటించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పదవికి రాజీనామా చేయకుండా వెన్నుచూపి పారిపోయింది రేవంత్‌రెడ్డి అని దుయ్యబట్టారు. 'కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రకటించి, పారిపోయింది మీరే' అంటూ రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. గురువారం ఎక్స్ వేదికగా రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు హరీశ్ కౌంటర్ ఇచ్చారు. 'నిరంతరంగా పారిపోయిన చరిత్ర మీది, నిత్యం ప్రజల పక్షాన నిలిచిన చరిత్ర నాది' అని పేర్కొన్నారు. 'మీరు › 10వ పేజీలో

## కుక్కల కట్టడికి ఏం చేశారు? › 2

**ప్రభుత్వ తీరుపై హైకోర్టు ఆగ్రహం**

## పరీక్ష కేంద్రాల వారీగా ఫలితాలివ్వండి

**రేపటిలోగా నీట్-యూజీ రిజల్ట్ ఇవ్వాలని సుప్రీం ఆదేశం** › 7





పెదవాగు ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో దిగువకు వరదనీటి ఉధృతి

# పెదవాగుకు పెనుముప్పు

- వరద ఉధృతికి 2చోట్ల గండి.. ఏ క్షణమైనా కట్ట తెగే ప్రమాదం
- కొత్తగూడెం జిల్లాలో హైఅలర్ట్.. ఏపీలోని 6 గ్రామాలకు పొంచి ఉన్న ముప్పు
- వరదనీటిలో చిక్కుకున్న 25మంది కూలీలు.. కాపాడిన రెస్క్యూ బృందాలు

భద్రాద్రి కొత్తగూడెం/హైదరాబాద్, జూలై 18 (నమస్తే తెలంగాణ)/అశ్వారావుపేట రూరల్/టౌన్/ఖమ్మం వ్యవసాయం: ఇటీవల అడపాదడపా కురిసిన వర్షాలకు తోడు బుధవారం రాత్రి నుంచి భారీగా కురుస్తున్న వర్షాలకు ఎగువనున్న అనంతారం, కావడిగుండ్ల, తండాల్లో చెరువులు, కుంటలు అలుగుపోస్తున్నాయి. ఆ నీరంతా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడవల్లి సమీపంలోని పెదవాగు ప్రాజెక్టుకు చేరింది. దీంతో గురువారం వాగుకు వరద ఉధృతి పెరిగింది. దీనికితోడు పైనున్న కొండలు, గుట్టలపై నుంచి కూడా వరద ప్రాజెక్టులోకి చేరడంతో స్థాయికి మించి జలాలు రావడం › 2వ పేజీలో



## ఫాస్టాగ్ స్టిక్కర్‌లేకుంటే డబుల్ టోల్

ఎన్‌హెచ్‌ఏఐ ఆదేశాలు › 7



## డెంగ్యూతో బ్రెయిన్ స్ట్రోక్! › 7

**రక్తం గడ్డ కట్టే ప్రమాదం ఉంటుంది**

**అప్రమత్తత అవసరం: వైద్య నిపుణులు**